RNI-TELTEL/2017/72695

శుభ తెలంగాణ

5 డిసెంబర్ 2022

సోమవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :276

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## కాంగ్రెస్ పార్టీలో కొత్త సమస్య



హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీలో కొత్త సమస్య వచ్చిప డింది. ఇప్పటికే పీ సీసీ చీఫ్ రేవంత్ వర్సెస్ సీనియర్ల గొ డవ ఢిల్లీకి చేరింది. ఇక కొత్తగా ఉదయ్ పూర్ డిక్లరేషన్ అమలు చేయాలనీ సొంత పార్టీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలు డిమాండ్ చేయడం

వివరాలు 2లో..

# సంక్షేమంలో తెలంగాణకు పోటీ లేదు..

# సాటెవ్వరు...





తెలంగాణ లాగా భారత్ ను కూడా అభివృద్ధి చేసుకుందాం: సీఎం కేసీఆర్

ప్రజలు హామీ ఇస్తే జాతీయ రాజకీయాల్లోకి వెళతామన్న కేసీఆర్

టీఆర్ఎస్ పార్టీ ఆఫీసు, కలెక్టరేట్ భవనాలకు ప్రారంభోత్సవం

ప్రధాని, ఓ కేంద్ర ప్రభుత్వం చేయాల్సిన పనేనా.. ఇదేనా పద్ధతి : సీఎం కేసీఆర్

మహబూబ్ నగర్ లో బహిరంగ సభ

-2లో

- మహబూబ్ నగర్ జిల్లాలో కేసీఆర్ పర్యటన
- బడ్జెట్ ను రూ.3 లక్షల కోట్లకు తీసుకు వచ్చామని వెల్లడి
- సంక్షేమ కార్యక్రమాలు ఘనంగా అమలు చేస్తున్నట్టు వివరణ
- తెలంగాణకు బీజేపీ నేతలు ఏమీ చేయరని విమర్శలు
- చేసేవాళ్లకు అడ్డంకులు సృష్టిస్తారని ఆగ్రహం

## కొలువుల జాతర మొదలైంది..

# కలల్ని నిజం చేసుకోండి

### యువతకు మంత్రి కేటీఆర్ ఆత్మీయ బహిరంగ లేఖ



హైదరాబాద్: తెలంగాణ యువతకు మంత్రి కేటీఆర్ ఆత్మీయ లేఖ రాశారు. రాష్ట్రంలో కొలువుల కుంభమేళా సాగుతోందని... ఉద్యమ కాలంలో, అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చిన హామీలకు మించి ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేపట్టిందన్నారు. యువత ఆశలు, ఆకాంక్షలు, వారి బంగారు భవిత కోసమే ప్రభుత్వం కృషి చేస్తోందని కేటీఆర్ స్పష్టం చేశారు. 'స్వరాష్ట్రంలో స్వపరిపాలన మొదలుపెట్టిన తొమ్మిదేండ్ల వ్యవధిలో దాదాపు 2 లక్షల 25వేల పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది' అని కేటీఆర్ అన్నారు.

వివరాలు 2లో..

## మెస్ చార్జీలు పెంచాలని బీసీ విద్యార్థుల మహా ధర్నా



హైదరాబాద్(శుభ తెలంగాణ): బీసీ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచా లని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు.

వివరాలు 2లో..

## టీఆర్ఎస్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే



హైదరాబాద్ : యాదాద్రి ఆలయ పునర్నిర్మాణా న్ని తెలంగాణకు తలమానికంగా తీర్చిదిద్దారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు ఇప్పటివరకు టీఆర్ఎస్

వివరాలు 2లో..

## అబద్ధాలతో ప్రజలను

# మోసగిస్తున్న కేసీఆర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ నిధులను పెట్టుబడులుగా పెట్టి లిక్కర్ దందాను కేసీఆర్ కూతురు నిర్వహిస్తున్నా రని బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ ఆరోపించారు. సీఎం కేసీఆర్ అబద్ధాలు మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రాన్ని దోచుకుంటున్న కేసీఆర్ కుటుంబాన్ని కటకటాల్లోకి పంపిస్తామన్నారు. తెలంగాణకు ప్రధాని నరేంద్ర మోడీ వచ్చినా సభలకు వెళ్లలేని దద్దమ్మ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆగ్రహం

వివరాలు 2లో..

## వార్డెన్ నిర్వాకం.. బావిలో మునిగి విద్యార్థి మృతి



హైదరాబాద్(శుభ తెలంగాణ): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్‌లో దారుణం జరిగింది. సెయింట్ ఆంథోనీ స్కూల్?లో తొమ్మిదో తరగతి చదువుతున్న మారం శ్రీకర్ అనే విద్యార్థి మృతి చెందాడు. స్కూల్ ఆవరణలో ఉన్న బావిలో చెత్తను క్లీన్ చేయమని వార్డెన్ విద్యార్థులకు చెప్పారు. వార్డెనే స్వయంగా నలుగురు విద్యార్థులను బావిలోకి దింపారు. బావిలోకి దిగిన నలుగురు విద్యార్థుల్లో ముగ్గురు క్షేమంగా బయటపడ్డారు. ఈత రాకపోవడంతో శ్రీకర్ అనే విద్యార్థి బావిలో మునిగిపోయి మృతిచెందాడు.

వివరాలు 2లో..

# సంక్షేమంలో తెలంగాణకు పోటీ లేదు.. సాటిరారు

మహబూబ్ నగర్ : తెలంగాణ సీఎం కేసీఆర్ మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించారు. టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంతో పాటు జిల్లా కలెక్టరేట్ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలమూరులో కొత్త కలెక్టరేట్ భవనం ప్రారంభించడం ఆనందదాయకం అని అన్నారు. గతంలో పాలమూరు జిల్లాలో వేదనలు, రోదనలు వినిపించేవని, ఇప్పుడు జిల్లాలో సంతోషం నెలకొందని తెలిపారు. రాష్ట్రంలో ఏడేళ్ల కిందట రూ.60 వేల కోట్ల బడ్జెట్ మాత్రమే ఉండేదని తెలిపారు. ఇప్పుడు బడ్జెట్ విలువ రూ.3 లక్షల కోట్లకు తీసుకువచ్చామని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల్లో మనకు సాటి ఎవరూ లేరు అని పార్టీ శ్రేణులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గతంలో భయంకరమైన రీతిలో విద్యుత్ సమస్యలు ఉండేవి, ఇప్పుడా బాధ లేదని పేర్కొన్నారు. తెలంగాణ ఏవిధంగా ఉండాలని కోరుకున్నామో, ఇప్పుడదే బాటలో ఉన్నామని సీఎం కేసీఆర్ వెల్లడించారు. మనం ఉన్నప్పుడు ఏం చేశామన్నదే ముఖ్యమని, జీవితానికి అదే పెద్ద పెట్టుబడి, సంతృప్తి అని వివరించారు. ఇక, రాష్ట్రంలో గురుకులాలను మూడు నాలుగు రెట్లు పెంచుతామని అన్నారు. కంటి వెలుగు ఆషామాషీగా తెచ్చిన కార్యక్రమం కాదని కేసీఆర్ స్పష్టం చేశారు. ఎంతో కష్టపడి కంటి వెలుగు కార్యక్రమం తీసుకువచ్చామని, కంటి వెలుగు ఓట్ల కోసం తెచ్చిన కార్యక్రమం కాదని చెప్పారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏ పథకం తీసుకువచ్చినా దాని వెనుక ఎంతో ఆలోచన ఉంటుందని పేర్కొన్నారు. సంస్కరణ అనేది కొనసాగుతూనే ఉంటుందని వివరించారు.

**తెలంగాణ లాగా భారత్ ను కూడా అభివృద్ధి చేసుకుందాం: సీఎం కేసీఆర్**

తెలంగాణ సీఎం కేసీఆర్ మహబూబ్ నగర్ లో టీఆర్ఎస్ కార్యాలయం, కలెక్టరేట్ భవనాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రస్తావన తీసుకువచ్చారు. ప్రజలు హామీ ఇస్తే బీఆర్ఎస్ ద్వారా జాతీయ రాజకీయాల్లోకి వెళతామని అన్నారు. “నేను మీతో ఉంటాను... మీరు నాతో ఉండాలి. తెలంగాణ లాగా భారత్ ను కూడా అభివృద్ధి చేసుకుందాం” అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

తెలంగాణకు బీజేపీ నేతలు ఏమీ చేయరని, చేసేవారికి అడ్డంకులు సృష్టిస్తుంటారని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వం కారణంగా తెలంగాణకు రూ.3 లక్షల కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రశ్నించిన ప్రభుత్వాలను కూల్చివేయడం మోదీ విధానమా? అని కేసీఆర్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పాటైన ప్రభుత్వాలకు ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దేశంలో ఏం జరుగుతోందో గ్రామీణ ప్రాంతాల్లోనూ చర్చ జరగాలని, దేశ పరిణామాలపై యువత, మేధావులు ఆలోచించాలని పిలుపునిచ్చారు.

**గుజరాత్‌లోనూ లేవు..**

తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు..మోడీ సొంత రాష్ట్రం గుజరాత్?లోనూ అమలు కావడం లేదని సీఎం కేసీఆర్ అన్నారు. గుజరాత్, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో 24 గంటల ఉచిత కరెంట్, రైతు బీమా, రైతు బంధు పథకాలు లేవన్నారు. కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో ప్రభుత్వాలు లేవా..మంత్రులు లేరా..మరి అక్కడ ఇలాంటి పథకాలు ఎందుకు లేవన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రైతులకు ఉచితంగా కరెంట్, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఇవన్నీ ఓట్లు, చిల్లర రాజకీయాల కోసం ఇవ్వడం లేదని... రైతుల అభివృద్ధి కోసమే ఇస్తున్నామని కేసీఆర్ చెప్పారు. నష్టం వాటిల్లినా..వేల కోట్లు పెట్టి రైతుల నుంచి ధాన్యాన్ని సేకరిస్తున్నామని తెలిపారు. తెలంగాణపై సవతి ప్రేమ ఒలకబోసే బీజేపీ నేతల మాటలు కోటలు దాటుతాయని.. కానీ ఒక్క రూపాయి మాత్రం మంజూరు చేయరని ఆగ్రహం వ్యక్తం చేశా రు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు, దేశంలో జరుగుతున్న పరిణామాలపై ప్రజలు గ్రామాల్లో చర్చ పెట్టాలని కోరారు.

**పాలమూరు డెవలప్ అవ్వాలి..**

ఒకప్పుడు వలస జిల్లాగా పేరొందిన పాలమూరు జిల్లా ఇప్పుడిప్పుడే అభివృద్ధిలో పయనిస్తోందని సీఎం కేసీఆర్ అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పూర్తయ్యాయని..కొన్ని అడ్డంకుల వల్ల పనులు ఆగిపోయాయన్నారు. త్వరలో కాల్వల నిర్మాణ పనులు మొదలు పెడతామన్నారు. అటు వాల్మీకి బోయలను ఎస్టీలో చేర్చాలని కేంద్రానికి తీర్మానం పంపినా బీజేపీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. మరోసారి తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. మహబూబ్ నగర్ ఎంపీగా ఉండగానే తెలంగాణ సాధించామని గుర్తు చేశారు. ఈ జిల్లాను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఏసీడీసీ నిధుల ద్వారా ఇప్పటికే జిల్లాలోని ప్రతీ నియోజకవర్గానికి రూ. 5 కోట్లు మంజూరు చేశామన్నారు. ప్రస్తుతం అదనంగా మరో రూ. 15 కోట్ల చొప్పున మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలో దళిత బంధు అమ లు చేసుకోవాలన్నారు. త్వరలో సొంత స్థలం ఉన్న వాళ్లకు రూ. 3 లక్షలు మంజూరు చేస్తామన్నారు. ఇతర జిల్లాల కం టే.. మహబూబ్ నగర్ జిల్లాలో నియోజకవర్గానికి అదనంగా వెయ్యి ఇండ్ల చొప్పున మంజూరు చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు.

## టీఆర్ఎస్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే

-మొదటి పేజి తరువాయి

వైపే ఉన్నారని ఇక ముందు కూడా.. ఉంటారని తాను కోరుకుంటున్నానని చెప్పారు. ఆలేరులోని ఏఎన్ఆర్ గార్డెన్స్?లో నిర్వహించిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతకు ప్రజలు ఎంతో గౌరవం ఇస్తున్నారని అన్నారు. గొంగిడి సునీత.. జడ్పీటీసీ స్థాయి నుంచి ప్రభుత్వ చీఫ్ విప్?గా ఎదగడానికి ఆలేరు ప్రజలే ముఖ్య కారణమని కవిత చెప్పారు. తెలంగాణకు శ్రీరామరక్షగా ఉన్న టీఆర్ఎస్ పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలదేనని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రకరకాల పార్టీలు వస్తూ ఉన్నాయి కాని ఎప్పటికీ ఉండేది టీఆర్ఎస్ పార్టీనే అని ఆమె చెప్పారు. ఉద్యమ సమయంలో కూడా అనేక అంశాలతో ఉద్యమాన్ని ఆగం చేసే ప్రయత్నం చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు.

## అబద్ధాలతో ప్రజలను మోసగిస్తున్న కేసీఆర్

-మొదటి పేజి తరువాయి

వ్యక్తం చేశారు. నిర్మల్?లోని శివాజీ చౌక్?లో ప్రజలతో బండి సంజయ్ సమావేశమయ్యారు.

**తెలంగాణలో బీజేపీ గెలుపు ఖాయం..**

12 శాతం ముస్లిం ఓట్లున్న బీహార్?లో ఎంఐఎం పార్టీ ఐదు సీట్లను గెలిస్తే...80 శాతం హిందూ ఓట్లు ఉన్న తెలంగాణలో బీజేపీ ఎందుకు గెలవలేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. మహిళలకు రక్షణ కల్పించే పార్టీ కేవలం బీజేపీయే అని చెప్పారు. లవ్ జిహాద్ పేరుతో హిందూ అమ్మాయిలను ట్రాప్ చేయాలని చూస్తే తాటతీస్తామని హెచ్చరించారు. లవ్ జిహాద్ పేరుతో హిందూ అమ్మాయిలను హత్య చేస్తే కుహనావాదులు, మహిళా సంఘాలు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. హిందూ ధర్మాన్ని, హిందూ దేవతలను కాపాడుకునే బాధ్యత ప్రతి హిందువుపై ఉందన్నారు.

**ఐకే రెడ్డి అవినీతిపరుడు..**

నిర్మల్?లో డి పట్టా భూములు, చెరువు కబ్జాలు చేసి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి రూ. 100 కోట్లు జేబులో వేసుకున్నారని బండి సంజయ్ ఆరోపించారు. నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో నాలుగో తరగతి ఉద్యోగాలు ఇప్పిస్తామని రూ. 10 లక్షలు తీసుకున్న వారు.. జనవరి 10వ తేదీ వరకు బాధితులకు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే నిర్మల్ లో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. నిర్మల్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను మంత్రి, కలెక్టర్ కలిసి ఒక వర్గం వారికి, తమ అనుచరులకే కేటాయించారన్నారు. నిర్మల్ లోని మినీ స్టేడియంలో ఒక్క గజం కబ్జా చేసినా ఊరుకోమన్నారు.

## కేసీఆర్‌కు నేనే ప్రత్యామ్నాయం..



**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ నుంచి తనకు ప్రాణహాని ఉందని వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ లో కేసీఆర్ కు తానే ప్రత్యామ్నాయం కాబట్టి.. అందుకే పాదయాత్రను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో తన పాదయాత్రతో కేసీఆర్ కు వణుకు పుడుతోందన్నారు. తెలంగాణలో మిగతా పార్టీల నేతల పాదయాత్రలకు అనుమతిస్తూ.. తన పాదయాత్రకు ఎందు కు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. టీఆర్ఎస్ నాయకులు తాలిబన్ భాష వాడుతున్నారని షర్మిల దుయ్యబట్టారు.

**ప్రజా సమస్యలపై పోరాటం..**

టీఆర్ఎస్ మహిళా నేతలు లిక్కర్ స్కాంలో ఉంటే తాను మాత్రం ప్రజా సమస్యలపై పోరాడుతున్నానని షర్మిల ఎమ్మెల్సీ కవితను ఉద్దేశించి చురకలంటించారు. మహిళా నేత అయి ఉండి లిక్కర్ స్కాం లో ఉండడం ఏంది ? అని ప్రశ్నించారు. కేసీఆర్ కు వైఎస్ రాజశేఖర్ రెడ్డికు ఉన్న ఆదరణ చూస్తే భయం వేస్తోందన్నారు. తన పాదయాత్ర కు వస్తున్న ఆదరణ చూసి కేసీఆర్ కు వణుకుపుడుతోందన్నారు.

## మతం మారిన తర్వాత కులాన్ని మోయలేరు

- **మతం మారిన వాళ్లకు రిజర్వేషన్లు వర్తించే విషయం సుప్రీంకోర్టు తేలుస్తుందని వ్యాఖ్య**
- **ఇస్లాం స్వీకరించిన తర్వాత పుట్టిన కులం రిజర్వేషన్ కోరుతూ ఉద్యోగార్థి పిటిషన్**
- **ఈ విషయంలో తాము కల్పించుకోలేమని వ్యాఖ్యానించిన హైకోర్టు న్యాయమూర్తి**

**పెన్ పవర్ డెస్క్:** ఇస్లాం స్వీకరించిన హిందువు వెనుకబడిన తరగతి (బీసీ) అభ్యర్థిగా రిజర్వేషన్ ప్రయోజనా లను డిమాండ్ చేయగలరా? ఈ ప్రశ్నకు మద్రాసు హైకోర్టు ప్రతికూల సమాధానం ఇచ్చింది. ఒక వ్యక్తి మతం మారిన తర్వాత ఇకపై తాను పుట్టిన కులాన్ని మోయలేడని స్పష్టం చేసింది. అయితే ఈ అంశంపై సుప్రీంకోర్టు తీర్పునిస్తోందని పేర్కొంది. నిమ్న వర్గానికి చెందిన కులంలో హిందువుగా జన్మించిన అక్బర్ అలీ పిటిషన్‌పై జస్టిస్ జి ఆర్ స్వామినాథన్ ఈ తీర్పును వెలువరించారు, అక్బర్ అలీ అత్యంత వెనుకబడిన తరగతి (ఎంబిసి) కేటగిరీ కిందకు రాలేదని చెప్పారు. అక్బర్ అలీ 2008లో ఇస్లాం మతంలోకి మారి తన పేరు మార్చుకున్నాడు. అతను తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-2 పోస్టుకు దరఖాస్తు చేసుకున్నాడు. అయితే రిజర్వ్డ్ కేటగిరీ కింద కాకుండా ఓపెన్ కేటగిరీ అభ్యర్థిగా పరిగణించబడినందున అతను ఉద్యోగానికి ఎంపిక అవ్వలేదు. ఈ విషయంలో తనను మినహాయించాలని కోరుతూ అక్బర్ కోర్టును ఆశ్రయించాడు. జస్టిస్ స్వామినాథన్ అతని అభ్యర్థనను తోసిపుచ్చారు. ‘మతాన్ని మార్చుకున్నతర్వాత కూడా ఆ వ్యక్తికి రిజర్వేషన్ల ప్రయోజనం ఇవ్వాలా? వద్దా? అనేది అత్యున్నత న్యాయస్థానంలో పెం డింగ్‌లో ఉన్న ప్రశ్న. ఈ విషయం సుప్రీంకోర్టు ఆధీనంలో ఉన్నందున ఈ కోర్టు ఎలాంటి తీర్పునివ్వదు. పిటిషనర్ విషయంలో తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ తీసుకున్న వైఖరి సరైనది. దీనిలో కోర్టు ఎటువంటి జోక్యాన్ని కోరుకోదు’ అని స్పష్టం చేశారు.

## జీ20 సదస్సుపై నేడు ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం




**డెస్క్:** ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో కేంద్రం అఖిలపక్ష సమావేశం నిర్వహించ నుంది. దీనికి దాదాపు 40 పార్టీల అధ్యక్షులను పార్లమెంటరీ వ్యవహారాల మం త్రి ప్రహ్లాద్ జోషి ఆహ్వానించారు. జీ20 సదస్సుకు సంబంధించి సలహాలు, సూచనలు, చర్చలు, వ్యూహాలను ఖరారు చేసేందుకు కేంద్రం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. ప్రధాని నరేంద్ర మోడీ, విదేశాంగ మంత్రి జయశంకర్?లు కూడా ఈ మీటింగ్?లో పాల్గొననున్నారు. భారత్‌లో వచ్చే ఏడాది సెప్టెంబరులో జరగనున్న జీ-20 సదస్సు కోసం కేంద్రం ఇప్పటికే సన్నాహాలు చేస్తోంది. వచ్చే ఏడాది జరగనున్న జీ20 సదస్సుకు సంబంధించిన లోగో, వెబ్‌సైట్‌ను కూడా ప్రధాని మోడీ ఇటీవల ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. జీ20 సదస్సుకు సంబంధించి ఇప్పటికే ఇండోనేషియా నుంచి భారత్ అధ్యక్ష బాధ్యతలను స్వీకరించింది. వచ్చే ఏడాది విజయవంతంగా సదస్సును నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తోంది. కాగా.. భారత్ అధికారికంగా డిసెంబర్ 1న జీ20 అధ్యక్ష బాధ్యతలను స్వీకరించింది. ఇండోనేషియా నగరం బాలీలో ఇటీవల జరిగిన జీ20 శిఖరాగ్ర సమావేశం ముగింపు కార్యక్రమంలో ప్రధాని మోడీ.. ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో నుంచి జీ20 అధ్యక్ష బాధ్యతలను స్వీకరించారు. ఈ శిఖరాగ్ర సమావేశానికి పలు దేశాల దేశాధినేతలు లేదా ప్రతినిధులు హాజరుకానున్నారు.

## మెస్ చార్జీలు పెంచాలని బీసీ విద్యార్థుల మహా ధర్నా

-మొదటి పేజి తరువాయి

ధర్నా చౌక్ దగ్గర బీసీ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న ఆర్ కృష్ణయ్య ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. స్కాలర్ షిప్స్ పెండింగ్ బిల్లులు పేరుకుపోతున్నా చెల్లించడం లేదని.. ఐదేళ్ల నుంచి మెస్ చార్జీలు పెంచలేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచకపోవడంతో నాసిరకం ఆహారం పెడుతున్నారని, అందుకే గురుకుల పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులు ఆస్పత్రిపాలు అవుతున్నారని ఆర్.కృష్ణయ్య ఆరోపించారు.

ఓటున్నోళ్లందరికీ పెంచారు.. ఓటు లేదని పిల్లలకు పెంచరా..?

ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు పెంచారు.. పెన్షన్లు పెంచారు.. అలాగే ఓటున్న వాళ్లందరికీ పెంచారు.. పిల్లలకు ఓటు లేదని పెంచరా..? అని ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ఎన్నిసార్లు ధర్నాలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. మెస్ చార్జీలను 1500 నుంచి 3వేలకు, అలాగే స్కూళ్లలో 3 నుంచి 7వ తరగతి వరకు ఇస్తున్న మెస్ చార్జీలు 950 నుంచి 2వేలకు పెంచాలని.. అలాగే 8 నుంచి 10వ తరగతి వరకు ఇస్తున్న రూ.1100 ను 2వేలకు ఒకే స్లాబ్ గా పెంచాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.

అలాగే కాలేజీ హాస్టళ్లలో.. పాఠశాల హాస్టళ్లలో కాస్మెటిక్ చార్జీలు 15 ఏళ్ల క్రితం నిర్ణయించిన ప్రకారం అమ్మాయిలకు 65 రూపాయలు, అబ్బాయిలకు 50 రూపాయలు ఇస్తున్నారని చెప్పారు. ఇవి ఏమూలకు సరిపోతాయని ప్రశ్నించారు. కాస్మెటిక్ చార్జీలు కనీసం 400 రూపాయలైనా ఇవ్వాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే రోజూ ఎక్కడికక్కడ ఎమ్మెల్యేలు, మంత్రులను ఘెరావ్ చేస్తామని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీలో కొత్త సమస్య

-మొదటి పేజి తరువాయి

కలకలం సృష్టిస్తోంది. నేతల మధ్య విభేదాలతో పరేషాన్ అవుతున్న కాంగ్రెస్ పార్టీ కష్టాలు ఇప్పట్లో తీరేలా లేవు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వర్సెస్ సీనియర్లు ఎపిసోడ్ కొనసాగుతోంది. మునుగోడు ఉప ఎన్నిక తర్వాత ఈ పంచాయితీ ఢిల్లీకి చేరింది. సీనియర్లు రేవంత్ వ్యవహారంపై ఫిర్యాదు చేయడానికి హస్తినకు క్యూకట్టారు సీనియర్ లీడర్లు.

**మరో ఇష్యూ తెరపైకి**

రేవంత్ ఇష్యూతోనే పార్టీ గ్రాఫ్ పడిపోతుందని కాంగ్రెస్ క్యాడర్ తలలు పట్టుకుంటోంది. అయితే కొత్తగా మరో ఇష్యూ తెరపైకి వచ్చింది. ఉదయ్ పూర్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు పార్టీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నేతలు. ఇటీవల హెూటల్ పార్క్ హయత్ లో వీరు సమావేశమయ్యారు. ఇందులో కొన్ని తీర్మానాలు చేశారు. ఉదయ్ పూర్ లో ఏఐసీసీ తీసుకున్న నిర్ణయం ప్రకారం 50 శాతం టికెట్లు తమకు కేటాయించాలంటున్నారు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నేతలు. పార్టీ పదవుల్లో సైతం ఇంపార్టెన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు రిజర్వేషన్ సీట్లల్లో అగ్రకులాల ఆధిపత్యం కొనసాగుతోందంటున్నారు. ఇక ఇంటికి ఒక్కటే టికెట్, ఒక్కరికి ఒకటే పదవి అని ఉదయ్ పూర్ డిక్లరేషన్ చెబుతుంటే.. రాష్ట్రంలో అందుకు విరుద్ధంగా జరుగుతోందని ఫైర్ అవుతున్నారు.

**తెలంగాణలో ఉదయ్ పూర్ డిక్లరేషన్**

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు కాంగ్రెస్ ఓటు బ్యాంకుగా ఉన్నాయి. తెలంగాణలో ఉదయ్ పూర్ డిక్లరేషన్ అమలు చేయకుంటే.. మరింత నష్టం జరిగే ఛాన్స్ ఉందని నేతలు చెబుతున్నారు. రానున్న రోజుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నేతలు గ్రౌండ్ లెవల్ లో సమావేశాలు పెట్టడానికి సిద్ధమవుతున్నారు.

ఉదయ్ పూర్ డిక్లరేషన్ అమలు చేయాలని కొత్తగా ఎన్నికైన ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లిఖార్జున ఖర్గేను కోరాలని చూస్తున్నారు... నేతల మధ్య విభేదాలతో పార్టీకి నష్టం జరుగుతోందని ఇప్పటికే కాంగ్రెస్ క్యాడర్ ఆందోళన చెందుతోంది. తాజాగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నేతలు సమావేశం కావడంపై పార్టీలో చర్చ జరుగుతోంది.

## వార్డెన్ నిర్వాకం.. బావిలో మునిగి విద్యార్థి మృతి

-మొదటి పేజి తరువాయి

దీంతో సమాచారం అందుకున్న రెస్క్యూ టీం, ఫైర్ సిబ్బంది శ్రీకర్ మృతదేహాన్ని వెలికితీశారు. ఇక విద్యార్థులను బావిలోకి దింపిన స్కూల్ వార్డెన్?ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న విద్యార్థి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థులతో ఇలాంటి పనులు ఎలా చేయిస్తారని స్కూల్ యాజమాన్యాన్ని నిలదీశారు. సంఘటనా స్థలంలో మృతుడి తల్లిదండ్రులు, తోటి విద్యార్థుల రోదనలు మిన్నంటాయి.

## కొలువుల జాతర మొదలైంది.. కలల్ని నిజం చేసుకోండి

-మొదటి పేజి తరువాయి

యువత కష్టపడి చదివి..కలల్ని నిజం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఉద్యోగ, ఉపాధి అవకశాల కల్పనలో దేశానికే రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల ఆకాంక్షలను నిజం చేయడమనే లక్ష్యంగా పనిచేస్తోన్న టీఆర్ఎస్ ప్రభుత్వం... దేశంలో నవ శకానికి నాంది పలికిందని మంత్రి కేటీఆర్ వివరించారు.
73

కేసీఆర్? పై చిల్లర వ్యాఖ్యలు చేస్తే ఉరికించి కొట్టాలె: మంత్రి ఎర్రబెల్లి

మోటార్లకు మీటర్లు పెట్టకపోవడంతో సీఎం కేసీఆర్ పై బీజేపీ ప్రభుత్వం కక్ష గట్టిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మోటార్లకు మీటర్లు పెడితే ఒక్కో మీటర్?కు రూ.80వేల నుంచి లక్ష రూపాయల బిల్లు వస్తుందని ఆయన చెప్పారు. ప్రజలు, రైతుల సంక్షేమం కోసం ఆలోచించి.. కేసీఆర్ బీజేపీ ప్రభుత్వంతో కొట్లాడుతున్నారని అన్నారు. ఇనుగుర్తి మండలానికి వేరే పార్టీ నాయకులు వచ్చి కేసీఆర్?పై చిల్లర వ్యాఖ్యలు చేస్తే ఉరికించి కొట్టాలని చెప్పారు. ఇనుగుర్తి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎర్రబెల్లి హామీ ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లాలో ఇనుగుర్తి మండల కేంద్రాన్ని టీఆర్ఎస్ మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు.

## బీజేపీ కావాలనే దాడులు చేయిస్తోంది: సత్యవతి రాథోడ్

తెలంగాణలో అలజడులు సృష్టించడానికే షర్మిల పాదయాత్ర చేస్తున్నారని మంత్రి సత్యవతి రాథోడ్ ఆరోపించారు. షర్మిల శిఖండి రాజకీయాలు మానుకోవాలన్నారు. మానుకోట రాళ్లను మరిచిపోవద్దని సత్యవతి రాథోడ్ హెచ్చరించారు. దేశంలో ఎక్కడా లేని పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని ఆమె చెప్పారు. ఏపీలో సీఎం జగన్ మోటార్లకు మీటర్లు పెట్టారని.. తెలంగాణలో మాత్రం అలా జరగదన్నారు. కేసీఆర్ ఉన్నంతకాలం రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. టీఆర్ఎస్ నాయకులపై ఈడీ, సీబీఐ వంటి సంస్థలతో బీజేపీ దాడులు చేస్తోందని సత్యవతి రాథోడ్ మండిపడ్డారు.

**చిల్లరగా మాట్లాడితే ఊరుకునేది లేదు: మాలోత్ కవిత**

తెలంగాణలో ఎవరైనా సహజంగా పాదయాత్ర చేసుకోవచ్చని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. కానీ.. టీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులను తిడితే ఊరుకునేది లేదంటూ వైఎస్ షర్మిల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రాజ్యం మాకు అవసరం లేదు.. ఆంధ్రకు వెళ్లిపో అంటూ షర్మిల పై వ్యాఖ్యలు చేశారు. చిల్లరగా మాట్లాడితే.. 60 లక్షల మంది టీఆర్ఎస్ కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదంటూ షర్మిలకు ఎంపీ మాలోత్ కవిత వార్నింగ్ ఇచ్చారు.

# జిహెచ్ఎంసి సిబ్బంది సహకారంతో శ్రమదానం.....

(కాప్రా /శుభ తెలంగాణ) ఆదివారం ఉదయం కాప్రా సర్కిల్ లోని గాంధీనగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో జిహెచ్ఎంసి సిబ్బంది సహకారంతో శ్రమదానం కార్యక్రమం నిర్వహించి కమ్యూనిటీ హాల్ పైన మరియు ప్రాంగణంలో పేరుకు పోయిన చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించిన గాంధీనగర్ యూత్ అసోసియేషన్. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ యూత్ అసోసియేషన్ సభ్యులు జి కృష్ణ , హరి ,జి బాలయ్య , ఎన్ యాదగిరి ,మధు , టి గణేష్ ,రాజుసిద్ధూ , సన్నీ , మనోజ్ కుమార్ ,ఆప్ నాయకులు సంతోష్, సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల,సిబ్బంది జయమ్మ , బాలమణి ,పెంటమ్మ ,లక్ష్మి ,బాలమణి,



గణేష్ తదితరులు పాల్గొనగా యూత్ అసోసియేషన్ పిలుపుమేరకు హాజరై శ్రమదానం చేసిన యువతకు మరియు జిహెచ్ఎంసి సిబ్బందికి ధన్యవాదములు తెలిపిన గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జి సత్యనారాయణ.

# యువతకు క్రీడా సామాగ్రిని అందించిన ఆప్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఆకుల సంతోష్, మనోజ్ కుమార్..



(కాప్రా/శుభ తెలంగాణ) కాప్రా డివిజన్ లోని గాంధీనగర్ కమ్యూనిటీ హాల్లో యువతకు క్రీడా సామాగ్రిని అందించిన ఆప్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఆకుల సంతోష్, మనోజ్ కుమార్ ఇందుకు కృషిచేసిన యూత్ సభ్యులు ఎం ప్రసాద్ , ఎమ్ నవీన్ , ఎన్ వికాస్ , జి విజయ్ కుమార్ లకు గాంధీనగర్ యూత్ అసోసియేషన్ తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు (గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు) ఎన్ మహేష్,(ఆది జాంబవ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి,కోశాధికార్లు) టి నర్సింగ్ రావు మరియు డి బాబూరావు,యూత్ ప్రతినిధులు ఎన్ ప్రవీణ్ ,ఎన్ బాలకృష్ణ ,రాజు , దయానంద్ , పవన్ , షఫీ ,వేణు ,చందు ,శ్రీకాంత్ ,జి సత్యనారాయణ పాల్గొని ఆప్ నాయకులు ఆకుల సంతోష్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే తమ కృషిని కొనియాడారు.

## కవితపై బిజెపి నాయకులు చేస్తున్న ఆరోపణలను ఖండించిన

- మహేశ్వరం టిఆర్ఎస్ పార్టీ నాయకుడు గోపాల్ నాయక్



బిజెపి నాయకులు ఎమ్మెల్సీ కవితపై చేస్తున్న ఆరోపణలను మహేశ్వరం టిఆర్ఎస్ పార్టీ నాయకుడు గోపాల్ నాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితపై బిజెపి నాయకులు కక్షపూరితంగా కావాలని ఈడి నోటీసులు జారీ చేశారని దానికి రాష్ట్ర బిజెపి నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందని గోపాల్ నాయక్ అన్నారు. లిక్కర్ స్కామ్ లో కవితకు ఎలాంటి సంబంధం లేదని కావాలనే బిజెపి నాయకులు రాజకీయంగా కవితని ఇరికించారని ఉద్దేశంతో ఎమ్మెల్సీ కవిత పేరు ప్రస్తావన వచ్చిందని దానికి కవితకు ఎలాంటి సంబంధం లేదని నిజాన్నిసాలు పూర్తిగా విచారణలో బయటికి వస్తాయని విచారణ జరగకుండా బీజేపీ నాయకులు ఇష్టానుసారంగా కవితపై ఆరోపణ చేయడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరొకసారి బిజెపి నాయకులు కవితపై అనుచిత వ్యాకలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని గోపాల్ నాయక హెచ్చరించారు.

## తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ వరంగల్



**వరంగల్** :ఏనుమాముల మార్కెట్ సుందరయ్య నగర్ వరంగల్ నూతన అధ్యక్షులు -దుంపేటి వెంకటేశ్వర్లు

- ఉపాధ్యక్షులు -హన్మకొండ కుమార స్వామి
- కార్యదర్శి -గంధం రాకేష్
- కోశాధికారి -యనమందల కృష్ణ మూర్తి
- సహాయ కోశాధికారి -ఆకుల శ్రీధర్

**కార్యవర్గ సభ్యులు**

గంధం పోషాలు, Md పాషా, పాలకుర్తి భాస్కర్ Md గౌస్ పాషా, పాలకుర్తి శ్రీనివాస్, Sd యాకుబ్ ( చిల్ ), శ్రీరామోజు కోటేశ్వర్,దేవసాని ప్రశాంత్, కంచె రాజు

# రాజగోపుర శిఖర కలశ స్థాపన మహోత్సవ కార్యక్రమం......



(మీర్ పేట హౌసింగ్/శుభ తెలంగాణ) మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో గల తిరుమలనగర్ లో ఆదివారం పోచమ్మ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య మంగళ శాసనములతో రాజగోపుర శిఖర కలశ స్థాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, ఆలయ ఛైర్మన్ సుధాకర్ అయ్యంగార్, రాంప్రదీప్, బ్రహ్మచారి, తిమ్మారెడ్డి, రాజు, హనుమాన్ దాస్ గౌడ్, మల్లేశ్ గౌడ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల ఉపాధ్యక్షులుగా బాధవత్ సురేష్ నాయక్



**టేకులపల్లి** :భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా సురేష్ నియమించారు మండల అధ్యక్షుడు ధరావత్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర ప్రభుత్వ పథకాలు చాలా ప్రవేశపడుతున్నారు కానీ తెలంగాణ రాష్ట్రంలో అవి అమలుకు నోచుకోవడం లేదు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజుల్లో ఇల్లందు నియోజక వర్గ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని రానున్న రోజుల్లో భారీ చేరికలు ఉంటాయని మండల అధ్యక్షులు ధరావత్ బాలాజీ నాయక్ అన్నారు ఉపాధ్యక్షులు సురేష్ నాయక్ %ుు%. హతీరామ్ నాయక్ బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ చేతుల మీదుగా బీజేపీ పార్టీ మండల ఉపాధ్యక్షులు గా నియమించడం జరిగింది ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా నాయకులు బాల వినోద్ యువ మోర్చా నాయకులు తారాచంద్ సందీప్ తదితరులు పాలుగోన్నారు త్వరలో బిల్లుడుతండా పంచాయతీ పరిధిలో బీజేపీ లో భారీ చేరికలు ఉంటాయి అని తెలియజేసారు

## సంవత్సరీక కార్యక్రమానికి హాజరైన మంత్రి ఎర్రబెల్లి



జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామానికి చెందిన కీసర ఉమేందర్ రెడ్డి వారి తండ్రిగారైన బుచ్చిరాంరెడ్డి సంవత్సరీక కార్యక్రమం హనుమకొండలో నిర్వహించగా మంత్రి ఎర్రబెల్లి పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ మరియు ఎంపీటీసీలు సర్పంచులు ఉప సర్పంచ్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## జూఫ్ కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆమనగల్ మున్సిపాలిటీ కన్వీనర్ పత్య నాయక్



**రంగారెడ్డి,** :అమనగల్ మున్సిపాలిటీలో చరికొండ గ్రామానికి చెందిన సాప కృష్ణ మరియు శివ గార్ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూఫ్ కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపాలిటీ కన్వీనర్ పత్య నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉప్పల రాములు, రూప%శీ% వెంకటరెడ్డి, పూసల సత్యం, పూసల భాస్కర్, వడ్డేమోని శివకుమార్, జంతుక అల్లాజీ ,యాదయ్య, పర్వతాలు, శేఖర్, లాలయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పలవెంకటేష్



**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండల పరిధిలోని మంగల్ పల్లి గ్రామంలో కొప్పు నర్సింహా అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈవిషయం యువసేన యూత్ అసోసియేషన్ సభ్యులు ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి జడ్పిటిసి, ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పలవెంకటేష్ వారి ఆత్మా కు శాంతి చేకూరాలని భగవంతుని కోరారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా యువసేన యూత్ ఆధ్వర్యంలో 3000 వేల రూపాయలను వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువసేన యూత్ సభ్యులు మరియు గ్రామ ఉపసర్పంచ్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన


- ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల వెంకటేష్



**రంగారెడ్డి :** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలో తుప్పరి అంజమ్మ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కి తుప్పరి కిరణ్ తెలియజేయడంతో వగ్గు మహేష్ ద్వారా బాధిత కుటుంబానికి 3000 ఆర్థిక సహాయం తుప్పరి వెంకటేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాళ్ళ జంగయ్య,కాళ్ళ రమేష్,తుప్పరి శ్రీను,కాళ్ళ మధు,ఆంజయ్య,మల్లేష్ సురేష్,లు పాల్గొన్నారు...

## గ్యార్మీ షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి



మహేశ్వరం నియోజకవర్గం ఆర్ కె పురం డివిజన్ పరిధిలో ఎన్ టి ఆర్ నగర్ అక్బర్ ఆధ్వర్యంలో గ్యార్మీ షరీఫ్ వేడుకలు నిర్వహించిన ఉత్సవంలో ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కిరణ్ యాదవ్ పాల్గొన్నారు. గ్యార్మీ షరీఫ్ సభ్యులు వారిని శాలువాతో సత్కరించి అనంతరం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. హిందు ముస్లింసోదర భావంతో పాటు మత సామరస్యానికి ప్రతీకగా గ్యార్మీ షరీఫ్ శుభాకాక్షలు తెలిపారు. ప్రతి ఏటా ముస్లిం సోదరులు నిర్వహించే గ్యార్మీ పండుగలో పాల్గొనడం సంతోషకరమన్నారు.

ఈ కార్యక్రమంలో సలావుద్దీన్,సోహెల్, తాజుద్దీన్, శ్రీకాంత్ రెడ్డి,బొడ్డుపల్లీ మహిందర్,విప్లవ రెడ్డి, జంహాగిర్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీవాసుల సమస్యలు పరిష్కారించుటకు

- మార్నింగ్ వాక్
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ :** ఆదివారం రోజున మార్నింగ్ వాక్ లో భాగంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి గడ్డం డివిజన్ పరిధిలోని కృష్ణవేణి నగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులను పలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు దానిలో భాగంగా చైతన్యపురి మెట్రో దగ్గర పార్కింగ్ స్థలంలో రెండువైపులా పార్కింగ్ చేయడం వల్ల తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవ్వడంతో కాలనీవాసులు వెళ్లే మార్గంలో వాహనాల పార్కింగ్ చేయడం వల్ల కాలనీ నుండి రోడ్డు మీదికి రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవడం జరుగుతుందని తెలిపారు. మెట్రో పక్కన ఉన్న జ్యువలరీ కొంతమేర తొలగిస్తే కొంత పార్కింగ్ సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. దానికి స్పందించిన సుధీర్ రెడ్డి అధికారులచే సమీక్ష సమావేశం నిర్వహించి తగు చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, రమణారెడ్డి, ప్రతిక్, విక్కీ కాలనీవాసులు శివకుమార్, రాంగోపాల్, ప్రసాద్, మధు, కిరణ్, నర్సింలు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ పనులు పర్యవేక్షణ

- కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి



**ఎల్బీనగర్ :** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువు సుందరీకరణలో భాగంగా కట్ట మీద వాకింగ్ ట్రాక్ ఫెన్సింగ్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాకింగ్ ట్రాక్ పై ఫెన్సింగ్, లైటింగ్ వంటి మొదలగు పనులు జరుగుతాయని మంచి వాతావరణంలో ఆహ్లాదకరంగా సందర్శకులు సందర్శించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాత్రి వేళల్లో తాగుబోతులు వారి ఇష్టానుసారంగా తాగి సీసాలను అక్కడే వదిలి వెళ్లడంతో వాకర్స్ కు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పోలీస్ శాఖ వారు ప్రత్యేక శ్రద్ధతో ఇక్కడికి తాగుబోతులను రానివ్వకుండా ప్రత్యేక నిఘా పెట్టాలని కోరారు.

# నూతనంగా శ్రీ సౌమ్య హాస్పిటల్ ప్రారంభోత్సవం

- డాక్టర్లు బాను ప్రకాష్,శ్రీ సౌమ్య
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి





**ఎల్బీనగర్ :** తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధిలోని మునుగానూర్ లో డాక్టర్ బాను ప్రశాంత్, డాక్టర్ శ్రీ సౌమ్య ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ సౌమ్య హాస్పిటల్ ప్రారంబొత్సవానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్యం,తక్కువ ధరలో అందించాలని తెలిపారు. అంబులెన్స్ సౌకర్యంతో పాటు ఇరువైనాలుగు గంటల సదుపాయం కలదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కయాంజల్ డీసీసీ బ్యాంక్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య,రైతు సమన్వయ సమితి చైర్మన్ వంగేటి లక్ష్మరెడ్డి, తుర్కయాంజల్ మున్సిపాలిటీ టీఆరెస్ పార్టీ అధ్యక్షుడు,కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి,కౌన్సిలర్ సంగీత మోహన్ గుప్త,మాజీ సర్పంచ్ నక్క శ్రీనివాస్ గౌడ్,వివిధ పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండ గిరిజన సంఘం అధ్యక్షులుగా రాత్లావత్ పంతులు నాయక్, ఉపాధ్యక్షులు గా లోక్య నాయక్



వెల్దండ మండల కేంద్రంలో గిరిజన భవనంలో ఆదివారం ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ అధ్యక్షతన గిరిజన కులస్తుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో వెల్దండ మండల గిరిజన సంఘం అధ్యక్షులుగా పోషామ్మ గడ్డ గ్రామానికి చెందిన రాత్లావత్ పంతులు నాయక్,గాను గట్టు గ్రామానికి చెందిన లోక్యా నాయక్ లను ఉపాధ్యక్షులు గాఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పంతులు నాయక్,ఉపాధ్యక్షులు లోక్యా నాయక్ ఈ అవకాశం కల్పించిన గిరిజన కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు..ప్రతి క్షణం గిరిజన జాతి కోసం కృషి చేస్తామని అన్నారు.గిరిజన జాతిలో పుట్టడం మా అదృష్టం అన్నారు.మాట్లాడుతూ కార్యనిర్వాహక అధ్యక్షులుగా నర్సింగ్ నాయక్ జనరల్ సెక్రెటరీగా శ్రీను నాయక్ కార్యదర్శి గా గణ్యా నాయక్ కోశాధికారిగా కీమ్య నాయక్ సలహాదారులుగా వెంకట నాయక్ లాలు నాయక్ నారాయణ నాయకులను ఎన్నుకున్నారు.నూతన అధ్యక్ష ఉపాధ్యక్షులు లను కమిటీ సభ్యులను గిరిజనులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి హనుమంతు నాయక్ రాహుల్ నాయక్ మహేష్ నాయక్ దేశ్యా నాయక్ శ్రీను నాయక్ సూరి నాయకు,,నగరగడ్డ సర్పంచ్ దశరథ్ తిరుపతి, వివిధ గ్రామాల ఉప సర్పంచులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు

**మల్లునందిని విక్రమార్క జన్మదిన వేడుకలు సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహణ.**





**ఇల్లందు:** జనహృదయనేత సీఎల్పీమల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలను అనాధ ఆశ్రమంలో పిల్లల నడుమ అట్టహాసంగా నిర్వహించిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి. రవి. ఈ సందర్భంగా వారు పిల్లలతో కేక్ కటింగ్ చేయించి మల్లు నందిని విక్రమార్కకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఆశ్రమంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ధరావత్ కృష్ణ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఆనంద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి ఎన్ గోపాల్, శ్రీనివాస్ జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి కమలా, మహిళా నాయకురాలు జ్యోతి,అరవింద్, స్వామి, సాయి, మధు, భాషా, ఖాసీం రియాజ్ ,సూరి, శివా, ప్రవీణ్, వినయ్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# కొడుకు ప్రాణం తీసిన కొబ్బరి ముక్క

**కొడుకును కోల్పోయిన దుఃఖంలో తల్లిదండ్రులు...**





సరదాగా కొబ్బరిముక్క తో ఆటలాడుతుండగా ఆ కొబ్బరి ముక్క పసికందు ప్రాణం తీసింది. ఈ విషాద సంఘటన నెక్కొండ మండలంలోని వెంకట్ తండా జిపి పరిధిలో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన కధనం ప్రకారం బాదావత్ మాలు, కవిత దంపతుల కుమారుడు మణికంఠ (1) ఆదివారం ఉదయం 04 గంటల ప్రాంతాన తల్లి కవిత పనిచేసుకుంటుండగా బాలుడు ఏడవకుండా సరదాగా ఆడుకోవడానికి కొబ్బరి ముక్క చేతికి ఇచ్చింది.ఆ బాలుడు ఆడుకుంటూ ఒక్కసారిగా కొబ్బరిముక్క గొంతులో ఇరుక్కోవడంతో ప్రాణపాయ స్థితికి చేరుకున్నారు. పరిస్థితిని గమనించిన తల్లిదండ్రులు వెంటనే చికిత్స కోసం హుటాహుటిన మండల ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గంమధ్యలోనే బాలుడు మృతి చెందినట్లు తెలిపారు. పసికందు మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# క్రైస్తవ మత ప్రార్ధన మందిరాన్ని ప్రారంభించిన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ప్రతి కులం నా కులం ప్రతి మతం నా మతం ఆ కులంలో నేనుండాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ 10 వ డివిజన్ కుర్మల్ గూడ గ్రామ సమీపంలోని జెఎన్ఆర్ఎం అపార్ట్మెంట్లలో నూతనంగా నిర్మించిన క్రైస్తవ మత ప్రార్థన మందిరాన్ని తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి కులం నా కులం ప్రతి మతం నా మతం ఆ కులం లో నేను ఉండాలని నా ఆకాంక్ష అని మంత్రి అన్నారు. కొంతమంది కావల్చుకొని రాజకీయ పబ్బం కోసం కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టే నీచ రాజకీయాలు చేస్తున్నారని రానున్న రోజుల్లో అందరికీ సమాధానం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, స్థానిక కార్పొరేటర్ రోహిణి రమేష్ ముదిరాజ్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు క్రైస్తవ మత సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం రామాలయ భూకబ్జా చేయడం దారుణం

- ఓ వర్గానికి కొమ్ము కాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన
- మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్





మహేశ్వరంలో గడికోట రామాలయం గుడి మాన్యాన్ని కాపాడుకునేందుకు హిందువులంతా ఏకం కావాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పిలుపునిచ్చారు.
రాజరాజేశ్వరాలయంలో అయ్యప్ప స్వాములు, హిందూ బంధువులతో సమావేశమయ్యారు.
అనంతరం గడికోటలో రామాలయం భూమిని సందర్శించారు.
ఈ సందర్భంగా ఏసీపీ ఆధ్వర్యంలో భారీగా పోలీసు బలగాలు మోహరించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని భూములను కబ్జా చేస్తున్న ఓ వర్గానికి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సబితా ఇంద్రారెడ్డి కొమ్ము కాస్తూ... హిందువుల మనోభావాలను దెబ్బ తీస్తున్నారని మండిపడ్డారు.
హిందూశక్తి, ధర్మాన్ని నాశనం చేయాలని చూస్తే... ఔరంగజేబ్ కు పట్టిన గతే నేటి పాలకులకు పడుతుందని హెచ్చరించారు.
మహేశ్వరం నియోజకవర్గంలో ఏ ఆలయ ప్రతిష్టను దెబ్బ తీయాలని చూసినా సహించబోమని తీవ్రంగా హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక సంస్థలు సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెరాస పార్టీలో చేరిన బిజెపి నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం వెల్దేవి గ్రామానికి చెందిన పలువురు బిజెపి నాయకులు తెరాస పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నేడు మోత్కూర్ మున్సిపల్ చైర్మెన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి మరియు అడ్డగూడూర్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెరాస పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికీ గులాబి కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో మాజీ వార్డు మెంబర్. నీర్మాల కాశీమ్, సైదులు, బిజెపి యువ మోర్చామండల ఉపాధ్యక్షుడు నీర్మాల వెంకటేష్. సీనియర్ నాయకులు ఊడుగు వెంకటయ్య., పరుషరాములు, అవిలయ్య మాట్లాడుతూ పార్టీ కోసం ఎల్లవేళలా పని చేస్తాము అన్నారు. ఈకార్యక్రమంలో వెల్దేవి గ్రామశాఖ అధ్యక్షుడు కుంభం సోమయ్య, తెరాస నాయకులు లోడ యాదగిరి, రైతు బంధు కోఆర్డినేటర్ బోడ వెంకన్న, తెరాస మండల నాయకులు పిల్లి గంగయ్య, చిలుకూరి తిరుమలేష్, నిర్మాల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com